
లోకంపోకడ - ఊమెన్




రైలు కదలడానికి సిద్ధంగా వుంది. సాయంకాలం నీరెండలో కురిసిన వర్షం చినుకులు కంపార్టుమెంటు మీద పొదగబడిన ముత్యాల్లా వున్నాయి.

వినయ్ ఆదరా బాదరాగా త్రీ టైరు బోగీ యెక్కేసాడు. అప్పర్ బెర్తు మీద బొక్సు పడేసాడు. అప్పటికి గాని అతను మనస్సు స్థిమితంలోకి రాలేదు.

రైలు ప్రయాణం లాంటిదే జీవితం గూడానూ. నిర్దుష్టంగా సరిదిద్దుకొనే వరకూ అస్తవ్యస్తంగా మానసికాందోళనకు గురిచేస్తుంది. రైలువేగం పుంజుకోవటం ప్రారంభించింది. అక్కడక్కడా చిన్న చిన్న చినుకులు నవ్వుతూ పలకరిస్తున్నాయి. ప్రకృతిలో వానా, ఎండా రెండూ స్నేహం చేసాయి. జీవితంలో సుఖః దుఃఖాల్లా, వినయ్ కిటికీలో నుండి చూసాడు. అందమైన ఇంద్రధనుస్సు ఆకాశం మధ్య మెరిసిపోతోంది. రైలువేగంతో పాటు ఇంద్రధనుస్సు గుండ్రంగా తిరుగుతున్నట్లుగా భావన కలుగుతోంది.

ఆ అందమైన దృశ్యానికి ముగ్ధుడయిపోయాడు వినయ్. చిన్నప్పట్నుంచీ వినయ్‌కు ఇంద్రధనుస్సు అంటే యెంతో అభిమానం. చిన్నపుడు వర్షం పడినపుడల్లా తన గ్రామంలో చెరువు గట్టు మీద పాడుపడిన శివాలయం మండపంలో కూర్చొని ఉదయ సంధ్యలలో ఇంద్రధనుస్సు కోసం కళ్ళింతలు చేసుకుని చూసేవాడు. యెప్పుడోగానీ చాలా సార్లు అతనికి ఆశాభంగమే కలిగేది. కోపం గూడా కలిగేది.

"దేవుడా వర్షం వచ్చేటపుడల్లా నాకింద్రధనుస్సు కన్పించాలి. లేకపోతే స్నానం చేసినపుడల్లా నీ మీద నీళ్ళు పొయ్యను." అని కోపంగా ప్రార్థించేవాడు. కానీ శివుడు మాట్లాడలేదు.

చిన్ననాటి సంఘటన గుర్తుకువచ్చి చిరునవ్వొకటి పెదాలమీద తొంగి చూసింది. కానీ ఆనాటికీ యీనాటికీ తన భావాలలో మార్పు వచ్చింది. శాస్త్రీయ పరిజ్ఞానం, హేతువాదంతో ప్రతీదాన్నీ తను చూస్తున్నాడు.

"ఎక్స్‌క్యూజ్‌మీ! ఆ గ్లాసు డోర్సు కొంచెం దించుతారా?" అన్న తీయని కంఠంతో, సౌందర్యారాధన నుండి తేరుకున్నాడు. అప్పటికిగానీ గుర్తు రాలేదు, తను యింకొకరి

బెర్తుమీద కూర్చున్న సంగతి. గ్లాసు డోరు దించుతూ తల పక్కకు తిప్పాడు.

అంతే! ఆశ్చర్యపోయాడు, వినయ్. ఎదురుగా మరో ఇంద్రధనుస్సు సౌందర్య రాసి మెరిసిపోతోంది. ఆమె టర్కీ టవలుతో ముఖం తుడుచుకుంటున్నది. ఇంకొక చేతిలో ఖరీదయిన విదేశీ దువ్వెన వుంది. అంతవరకూ గాలికి అస్తవ్యస్తంగా కదుల్తున్న నిండుపాటి ముంగురులు బుద్ధిగా ఆమె ఆధీనంలోకి వచ్చాయి. తల కొంచెం తిప్పి మెల్లగా దువ్వుకుంటోంది.

"క్షమించండి మీకేమయినా యిబ్బంది కలిగితే" అంటూ లేవబోయాడు.

"ఫర్వాలేదు కూర్చోండి," అంది, ఆమె ముక్కునవున్న బంగారు పోగు తళతళ మెరిసింది.

"థాంక్స్" అంటూ కూర్చున్నాడు. ఇంద్రధనుస్సు శూన్యంలో కలిసి పోయింది. మసక చీకటి చీర ముస్తాబు చేసుకోవటానికి సిద్ధమవుతోంది ప్రకృతి.

"యెక్కడికి వెడుతున్నారు." టవలు తీసి బ్యాగులో పెడుతూ. అజంతా చిత్రంలా మెలికలు తిరిగిన ఆమె సౌందర్యానికి ముగ్ధుడయిపోయాడు.

"మద్రాసండీ!" అన్నాడు కొంచెం తేరుకుని.

"సొంత వూరు మద్రాసేనా?"

"కాదండి రాజమండ్రి."

# ఇంద్రధనుస్సు

## వేమకోటి సీతారామశాస్త్రి



"యేం చేస్తున్నారు..." చక్రాల్లా తిప్పుతూ అడిగింది.

"కెనరా బ్యాంకులో ఉద్యోగమండి; పీల్డు ఆఫీసర్సు ఇంటర్వ్యూ కెడుతున్నాను" అన్నాడు.

"ఆహా..." తల పంకించింది.

ఇద్దరి మధ్యా కాస్సేపు నిశ్శబ్దం.

సంధించి విడిచిపెట్టిన శరంలా రైలు దూసుకుపోతోంది. వాళ్ళిద్దరి మధ్యా ఆలోచనలు గూడా అలాగే వున్నాయి.

"పాలరాతి శిల్పంలా చక్రాల్లాంటి కళ్ళలో, వినీల కుంతలాలతో, ముక్కున బంగారు కాడ దాని చివర మంచిముత్యంతో దివినుండి భువికి వచ్చిన బంగారు తీగలా మెరిసి పోతోంది సౌందర్యరాశి" అను కున్నాడు మనస్సులో.

"ఆరోగ్యంగా, అందంగా, ఉంగరాల జుత్తుతో, కుడి పాపిడితో ఠీవిగా హుందాగా మెరిసిపోతున్నాడీ యువకుడు" అనుకుంది మనస్సులో. తలపులు వాళ్ళిద్దరి మధ్యా అల్లుకుంటున్నాయి.

"నేనే మిమ్మల్ని అడిగాను మీరేమీ అడగలేదు" అంది నవ్వి, దానిమ్మ పలువరుస లాంటి పళ్ళు, అప్పుడే వెలిగిన లైటు మధ్య చిత్రంగా మెరిశాయి.

"చెప్పండి..." అన్నాడు నవ్వి.

"నా పేరు శైలజ..."

"పేరు చాలా బాగుంది. యెక్కడికి వెడుతున్నారు."

"కొండల మీదికి, శివుడు పెళ్ళిక్కి..." అంది దిగులుగా ఆశ్చర్యపోయాడు.

"అంటే..."

"ఏడుకొండల మీదికి అక్కడ మా కజిన్ పెళ్ళి. పెళ్ళికొడుకు పేరు శివానంద" అంది నవ్వుతూ.

"భలేవారే. యేమిటో ననుకున్నాను చిత్రంగా మాట్లాడుతారు ... యెక్కడి నుండి వస్తున్నారు ... వొక్కరేనా ..." అడిగాడు ఆశ్చర్యం నుండి తేరుకుంటూ. కంపార్టుమెంటులో కొంతమంది పేపరు చదువుకుంటున్నారు. కొంతమంది పేకాట ఆడుకుంటున్నారు. యెవరి గోల వాళ్లో వారున్నారు.

"భువనేశ్వర్. మా వూరు అక్కడ. మా నాన్నగారికి వొక పర్కుషాపు వుంది. యేం వొక్కర్తినే ఈ సువిశాల ప్రపంచంలో


దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
పరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

డా॥ దేవర, ఫోన్ 551,

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
— శస్త్రచికిత్స
అవసరములేదు!




ఆంధ్రప్రదేశ్ లో ఏజన్సీలు ఇవ్వబడుచున్నవి


# ఇంద్రధనుస్సు

గూడూరు వరకూ ప్రయాణం చేయలేనా" అంది చిరుకోపంతో.

తడబడ్డాడు వినయ్. "అదికాదండి నా వుద్దేశ్యం గూడూరులో దిగేసరికి అర్ధరాత్రి దాటిపోతుంది కదా..."

"పోనీ మీతో మద్రాసు వచ్చేయమంటారా! అక్కడ నుండి తిరుపతి వచ్చేస్తా."

తికమక పడ్డాడు వినయ్.

"యేమనుకోకండి. ఊరికే అన్నాను పెళ్ళివాళ్ళతో నిన్ననే బయల్దేరాల్సి వుండేది గాని నిన్న ఎగ్జామ్సు రాసి తెల్లవారు ఝామున బయల్దేరాను..." అంది.

"యేం చదువుతున్నారు..."

"బి. ఎ..."

"ప్యాసయితే యేం చేద్దామనుకుంటున్నారు..." అడిగాడు వినయ్ యదాలాపంగా; యిద్దరు యువతీ యువకులు మధ్య వుండే ఆకర్షణ అలాంటిది.

"ప్యాసయినా, కాకపోయినా పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాను" అంది నవ్వి. అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ.

"చాలా మంచి నిర్ణయమే..." అన్నాడు ప్రశంసాపూర్వకంగా.

"మరి మీరు..." అని ఆగిపోయింది చిత్రంగా.

యేం చెప్పాలో తోచలేదు వినయ్‌కు.

"ఈ ఫీల్డు ఆఫీసరు ఉద్యోగం వచ్చే వరకూ నేను పెళ్ళి విషయం వాయిదా వేసాను." అన్నాడు నవ్వి శైలజ వేపు చూస్తూ.

ఆమె కిటికీలోనుండి ప్రకృతిని చూస్తోంది. రంగుల తోరణాలు అలంకరించినట్లుగా దగ్గర పడుతున్న విజయవాడ రైలుకు స్వాగతం చెబుతోంది. గ్లాస్‌డోర్ ఎత్తేసి కొంచెం ముందుకి వంగి చిత్రంగా చూస్తోంది శైలజ.

"అదేకదండీ దుర్గగుడి..." అంది.

"అవునండీ యెప్పుడూ వెళ్ళలేదా?..."

"వెళ్ళానండీ మా డాడీతో. కానీ రాత్రి వేళ యింత అందంగా కళ్యాణదీపాల మధ్య కాంతులీనుతుందని నాకు తెలియదు. ఈసారి దిగాలి..." అంది, గాలికి స్వేచ్ఛగా యెగురుతున్న తుమ్మెద రెక్కల్లాంటి ముంగురులను సర్దుకుంటూ.

"మరి మీభోజనం"...రైలు స్టేషనులో ఆగుతుండగానే అడిగాడు.

"నా కాకలిగాలేదు. యేం తినాలనిపించటంలేదు..."

"అలాకాదు. కొంచెం తినండి... నాకు గెస్టుగా రండి. క్యాంటీనుకు వెళదాం." అన్నాడు ప్రాధేయపూర్వకంగా.

శైలజ రెండు క్షణాలు వినయ్ కేసి రెప్పలల్లాడించుకుని చూసింది. ఆమె పాదాలు చెప్పుల్లో దూరాయి. వినయ్ లేచాడు.

* * *

"యింకాస్సేపు నిద్రపోవాలి బాబూ... లేకపోతే రేపల్లా పెండ్లి హడావిడిలో నిద్రే వుండదు" అంది శైలజ తాంబూలాల చర్వణంతో ఆమె పెదాలు ఎరుపెక్కి దొండ పండ్లలా వున్నాయి

రైల్లో అందరూ పక్కలు సర్దుకుంటున్నారు... నిద్రాదేవికి స్వాగతం చెబుతున్నారు రైలప్పుడే కృష్ణా బ్రిడ్జి దాటేసింది. వినయ్ గూడా బెడ్ షీటు వేసుకున్నాడు.

"అరె మీరు దిండు తెచ్చుకోలేదా? యిందండీ"అని యిచ్చింది శైలజ.

అది అందుకుంటూ చూసాడు రవి. తెల్ల గలీబు మీద ఇంద్రధనుస్సు, దానిమధ్య యెర్ర గులాబీలతో 'స్వీట్ డ్రీమ్స్' అని ఎంబ్రాయిడరీ చేయబడి వుంది. తీసుకుంటూ ఆమె కళ్ళల్లోకి చూసాడు. శైలజ చిన్నగా నవ్వి సిగ్గుతో తలవంచుకొంది. ఆమె బుగ్గలు యెరుపెక్కాయి. గుడ్‌నైట్ చెప్పి బెర్తు యెక్కిపోయాడు.

వినయ్‌కు నిద్ర రావటంలేదు. శైలజ వేపు చూసాడు. అంతవరకూ అతని వేపే చూస్తున్నదేమో కళ్ళు చటుక్కున మూసేసుకుంది. వినయ్ నవ్వుకుని, వీక్లీ తీసుకుని చదువుతూ నిద్రలోకి యెప్పుడు జారుకున్నాడో తెలియదు.

హఠాత్తుగా తెలివి వచ్చింది, వినయ్‌కు. శైలజ లేపుతోంది.

"ఏమండీ!..." అన్నాడు మత్తుగా,

"యేంలేదు! మీరు దివినుండి భువికి రావాలి అర్జంటుగా."

"యెందుకండీ..." అన్నాడు కొంచెం విసుగ్గానే.

"చెబుతాను. ముందు మీరు దిగుతారా?

సిగరా...'' అంది కోపంగానే. క్రిందన ఒక రిద్దరు ప్రయాణికులు అసహనంగా కదిలారు.

''యేమిటి చెప్పండి.'' అని దిగి ఆమె బెర్తు మీద కూర్చుని అడిగాడు వీక్లీలో పేజీలు తిప్పుతూ,

''యేం లేదండి. నాకు నిద్ర రావటం లేదండి. యేమైనా కబుర్లు చెప్పండి.''

''భలేవాళ్ళే. అంతగా నిద్ర రాకపోతే ఈ వీక్లీ చదువుకోండి...'' ఆమె కిచ్చాడు.

కిటికీలోనుండి విపరీతమైన చలిగాలి వేస్తుంటే గ్లాసుడోర్సు దించేసాడు. సిగరెట్టు వెలిగించుకోబోయాడు.

''సిగరెట్టు త్రాగొద్దు నాకా వాసన పడదు ప్లీజ్...'' అంది వీక్లీమీద పెన్నుతో యేదో రాస్తూ. వినయ్ మానేసాడు.

''యేమిటి రాస్తున్నారు నా పుస్తకం మీద...''

''చదవండి మీకే తెలుస్తుంది...'' అంటూ తిరిగి ఇచ్చేసింది.

రెండో పేజీమీద 'ఐ' అని, ఆ తర్వాత పేజీమీద 'లవ్' అని, ఆ తర్వాత పేజీమీద 'యూ' అని వుంది. ఆశ్చర్యంగా ఆమె వేపు చూసాడు. ఆమె అవనత వదనే అయింది. సిగ్గును సింగారించుకుని యెక్కడో ఆడవాళ్ళు రాసే నవలల్లోనూ, తెలుగు సినిమాలో తీసే దృశ్యాలలోనూ, యిలాంటి అసహజ సంఘటనలు జరుగుతాయి. కానీ నిజ జీవితంలో యిలా... ఆలోచించ లేకపోయాడు, వినయ్. ఆలోచనలు శైలజవేపు వెళ్ళాయి. శారీరక సౌందర్యంతోపాటు, విద్య విజ్ఞానం, సభ్యతా సంస్కారం వున్న మెరుపుతీగలాటి పుత్తడి బొమ్మలా వుంది.

''నేనేం తప్పు రాసానా...'' అంది తల యెత్తి అతని కళ్ళల్లోకి చూస్తూ.

''అబ్బే. అదేం లేదు...'' ఆలోచిస్తున్నాడు వినయ్. అతనికి హేతువాదం మీద బలమైన నమ్మకం వుంది. జాతి మత కులతత్వం మొదలైన మూఢ విశ్వాసాలకు సుదూరంలో వున్న యువకుడు. వివాహం మీద తనకీ మొదట్నుంచి అలాంటి అభిప్రాయమే వుంది. అన్నీ కాకతాళీయంగా అతని జీవితంలోకి చొచ్చుకు వస్తున్నాయి.

''మా నాన్నగారికేం జాతి మత కుల భేదాలు లేవు. మాకు చాలా డబ్బుంది.

# ఇంద్ర ధనస్సు

నేనే మా అమ్మకీ నాన్నకీ కొడుకునీ కూతుర్నీ... పెళ్ళి విషయంలో నాకు స్వేచ్ఛ వుంది. మీరు వొకసారి, మీ తల్లి దండ్రులతో మా నాన్నగారి దగ్గరకొస్తే సరి. అన్నీ మాట్లాడుకోవచ్చు. యేమంటారు ?...''

వినయ్‌కు వివాహ వ్యవస్థమీద కొన్ని అభిప్రాయాలు వున్నాయి. సాంప్రదాయాలలో కొంచెం మార్పు రావాలి. పెళ్ళి విషయంలో యువతీ యువకుల్ని జాతి, మతం, సాంప్రదాయం, గోత్రాలు శాఖలు వీటన్నిటి మధ్య బిగించేస్తున్నారు. యువ

## కొవ్వొత్తులు-వటవృక్షాలు

ఈ అధికార విషనాగులమధ్య
ఈ అన్యాయాల గరళాల జల్లులమధ్య
ఈ కావట్యాల విలయాగ్ని
జ్వాలాఘోషలమధ్య
ఈ శుష్కవాగ్దానాల — శూన్య ఉపన్యాస
విన్యాసాలమధ్య
మా నీతి నిజాయితీలు
అడవికాచిన వెన్నెలా
అరణ్యరోదనంలా
కేవలం 'డిగ్రీ' వున్న యువకుడిలా
ఎందుకూ పనికిరావటంలేదు.
మా నయనవీధులనిండా
కన్నీళ్ళ కాలువలు
నిరంతరం — నిర్విరామంగా
ప్రవహిస్తూంటాయి
లోపల — లోలోపల
హృద్విపంచి 'అసావేరి'ని
మేళవిస్తూంటుంది
ఈ బ్రతుకు ఎడారిలో
అవసరాల దాహం తీరక
ఒక్క జలకణంకూడా కానరా
మా జీవితాశ కుసుమదళాలు
ఒక్కొక్కటిగా రాలిపోతూన్నాయి
మా కన్నీటి వెతలు — లోకులకి
వినోదకతలు
మేం... 'కొవ్వొత్తులం'
మేం... 'వటవృక్షాలం'

— ద్వా. నా. శాస్త్రి

తరం వీటన్నిటినీ ఛేధించి వొక కొత్త సమాజం స్థాపించుకోవాలి. అందులో అధికారం, అహంకారం, అసహనాతలకు బదులుగా, సమత, మమత,ఆర్ద్రత పెంపొందించబడాలి అతని ఆలోచనలు రైలు వేగం కన్నా ముందుగా ప్రయాణిస్తున్నాయి.

''మన పెళ్ళికి మీరు అంగీకరిస్తే ఈ బోడి ఫీల్డు ఆఫీసరు ఉద్యోగమేమిటి, యెంచక్కా ఫారిన్ పంపించి చదివిస్తారు మా డాడీ'' అంది శైలజ. అతని ముంజేతి వేళ్ళను తాకుతూ. వినయ్ చెయ్యి తీసుకోలేదు.

''శైలజగారూ ఆస్తి, అంతస్థు యివన్నీ చెప్పకండి. వీటితో నాకు సంబంధంలేదు. నాకుండే వ్యక్తిత్వం నాకుంది. యెందుకో మనం యిలా కలిసాం. ఈ రైలు ప్రయాణం జీవితంలో మీతో ప్రయాణం చేయమనీ ప్రోత్సహిస్తోంది. అలాగే తప్పకుండా'' అన్నాడామె కళ్ళల్లోకి చూస్తూ.

''థాంక్ గాడ్'' అంటూ అతని చేతిని తన చేతిలోకి తీసుకుంది.

''యిద్దరూ దగ్గరయ్యారు. ఆమె వొంటి నిండా ఫారిన్ సెంటు వాసన వొస్తోంది.

''ఈ ఉంగరంలో ముత్యం వుండటం బాగులేదండి. మీ పసిమి రంగు ఛాయలో మాచ్ కాలేదు. కెంపు ఉంగర మయితే బాగుంటుంది'' అంది చేతి వేళ్ళను మృదువుగా తాకుతూ.

''అప్పుడే మొదలయిందన్నమాట... అభిప్రాయాలు రుద్దటం'' అన్నాడు నవ్వుతూ.

''మరేమిటనుకున్నారు, భర్త అంటే భార్య అభిరుచుల్ని అభిప్రాయాల్ని, కోరికల్ని తూచ తప్పకుండా నెరవేరుస్తానని రాసిచ్చిన ప్రోనోటు లాంటి వ్యక్తి.''

యిద్దరూ నవ్వుకున్నారు.

''నాలో యేంచూసి ప్రేమించావు శైలజా'' ఆర్ద్రంగానే అడిగాడు, ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.

''ఉహూ, యిప్పుడు చెప్పను'' అంది బింకంగా.

''మరెప్పుడు చెబుతావు మొదటిరాత్రా''

''పొండి మీరు మరీనూ''అంది సిగ్గుతో ముఖం కప్పుకుంటూ.

## తుఫాన్ విపరీతాలు వింతలు

★ మందపాకలో ఉప్పెన నాడు పంచాయితీ వారి కొత్త భవనంలో తలదాచుకోటానికి చేరిన వారిలో మధ్య వయస్కురాలికి నాంచారమ్మ పూనకం వచ్చింది. గంగాభవాని మన్ను వద్దన్నా వస్తున్నావ. అంతగా మమ్మల్ని బలి తీసుకోవాలనుకుంటే తీసుకొనిపో అంటూ ఆమె పడి పోయింది. ఇది జరిగిన పది నిమిషాలకే ఉప్పెన వచ్చి పడింది.

★ ఉప్పెన సమయంలో తాడిచెట్టు ఎక్కి మట్టలను పట్టుకొని 25 మంది సభ్యులు గల కుటుంబంలో నేను ఒక్కడనే బ్రతికిబయట పడ్డానని పాలకాయ తిప్పకు చెందిన శ్రీ చిలకల పూడి అంజయ్య చెప్పారు.

★ బందరు తాలూకా రంగనాయకమ్మపేటలో ఇటుక గోడలయిల్లు ఒక్కటే వున్నది. దానిలో తలదాచుకున్న మొత్తం 100 మంది సజీవ సమాధి అయ్యారు.

★ ప్రకాశంజిల్లా కుర్చేడు నుండి గుంటూరు జిల్లా వినుకొండకు వెడుతున్న ప్రయివేటు బస్సు గుండ్లకమ్మ నదిలో కొట్టుకుపోయింది

★ బందరు రేవు దగ్గర సత్తిరాజు ఉప్పెన సమయంలో తన కుటుంబంతో పడవలో సముద్ర తీరాన వున్నాడు. ఉప్పెన వచ్చి అతడి పడవ అడవిలోకి కొట్టుకు పోయి చెట్టు మీదకు ఎక్కింది. అతడు అతని భార్య, చిన్నపిల్ల, మరో యిద్దరు బ్రతికి బయటపడ్డారు.

★ గొల్లపాలెం సర్పంచ్ ఉప్పెన సమయంలో స్తంభాలు పైకి ఎక్కి బ్రతికాడని, అందరూ పోతే నేనుమాత్రంఎందుకు బ్రతకాలని దూకి మరణించాడని అక్కడి ప్రజలు చెప్పారు.

★ నలభయి ఎకరాల వ్యవసాయం చేసుకొనే భూస్వామి తన కుటుంబంలో అందరూ పోగా చివరకు ఏమీ మిగలక ఎవరో యిచ్చిన లుంగీ కట్టుకుని నిలబడి వుండవలసి వచ్చింది.

★ మంగళగిరిలో ఒక పూరి ఇంట్లో నివసిస్తున్న ఒక తల్లి, తన రెండు రోజుల పసికందు, 3ఏళ్ల బాలికల ప్రాణాలు కాపాడ్డానికి ప్రక్క ఇంటిలోకి వెళుతుండగా పసికందు గాలికి ఎగురగొట్టబడి కొలది దూరంలో గల నీటి పారుదల తూములోని ముళ్ళ కంచెలో పడింది. 3 ఏళ్ళ బాలిక గాలి తీవ్రతకు ఎగిరి కొంచెం దూరంలో గల చింత చెట్టు కొమ్మను పట్టుకుంది. తల్లి స్పృహ కోల్పోయింది. మరునాటి ఉదయం గ్రామస్థులు ఆ ఇద్దరి పిల్లలను ప్రాణాలతో వుండగా చూచి తల్లిదండ్రులకు అప్పచెప్పారు.

(సేకరణ : ప్రసాద్.)

## ఇంద్రధనస్సు

రైలు ఒంగోలులో ఆగింది. ఇద్దరూ టీ త్రాగారు. తర్వాత శైలజ పెండ్లి చేసికున్న తర్వాత కాపురం యెలా సరిదిద్దుకోవాలో, తన అభిరుచులేమిటో... యివన్నీ చెప్పింది. యిద్దరూ కలసి అరమరికలు లేకుండా, తమ భావి జీవనానికి కావల్సినవన్నీ ప్లాన్లు వేసుకున్నారు. భువనేశ్వర్‌లో తమ ఎడ్రస్ యిచ్చింది.

"అబ్బ ఆకలేస్తోంది బాబూ... యేం భోజనమో ఏమో జైల్లో ఖైదీలు కూడా తినరు..." అంటూ బేగ్‌లో నుండి అరటి పండ్లు తీసింది.

"యివింకా పచ్చిగా వున్నాయి..." అన్నాడు వాటిని చూసి.

"అంటే మన ప్రేమలా..." అని కాస్సేపాగి.

"మరెలా బాబూ... మీరు తినొద్దంటున్నారు." అంది చిన్న పిల్లలా బుంగమూతి పెడుతూ.

"పోనీ నా దగ్గర బెడ్ స్లైసు లున్నాయి. తింటావా ??..." అంటూ తీసిచ్చాడు.

"బాగానే వుంది. రోగిష్టి వాళ్ళలా బ్రెడ్ తినడం..." అంటూ తీసుకొని సగం అతని కిచ్చి తినడం ప్రారంభించింది.

"మనం నిజంగా రోగులమే. మామూలు రోగులం కాదు ప్రేమ రోగులం..." అన్నాడు లాలనగా.

"దానికి పథ్యం యిది కాదు..."

"మరేది పథ్యం" ఆమె ఎర్రగులాబీ బుగ్గలను చూసాడు.

'మీరలా చూడకండి. నాకుసిగ్గేస్తోంది' అంది బుగ్గల్ని రెండు చేతుల్తో కప్పుకుంటూ.

రైలు గూడూరు వచ్చేసింది. పోర్టర్ ఆమె లెదర్ సూట్‌కేస్‌నూ, బ్యాగ్‌నూ దింపాడు రైలు కదిలేవరకూ, శైలజ కిటికీ దగ్గరే నిలబడ్డారిద్దరూ.

"ఈ పెళ్ళంటూ ఒకటి లేకపోతే, నేను మీతో వచ్చేదాన్ని ... డైరక్టుగా యిద్దరం కలిసి డాడీ దగ్గరకు వెళ్ళి వుండేవాళ్ళం... నేను వారం రోజులలో మీకోసం యెదురు చూస్తూ వుంటాను..." అంది మృదువుగా ఆమె కళ్ళలో రెండు ముత్యాల్లాంటి కన్నీటి బొట్లు. రైలు కదలడానికి సిద్ధంగా వున్నపుడు, ఆమె పద్మాల్లాంటి చేతుల్ని మృదువుగా ముద్దు పెట్టుకున్నాడు.

* * *

తిరుగు ప్రయాణంలో రెండు రోజుల తర్వాత, వినయ్ చాలా హుషారుగా వున్నాడు, అతను సెలక్టయ్యాడు. అతని జీవితం యింక నందనవనమే మరి. ఒడిదుడుకులు లేకుండా సాగుతుంది అతని తలపులనిండా శైలజే వుంది. రెండురోజులాగి భువనేశ్వర్ వెళ్ళాలి. వచ్చేటప్పుడు టెలిగ్రాం యిమ్మంది. కానీ సర్‌ప్రైజింగ్‌గా వెళ్ళాలి. వినయ్ యిలాంటి ఆలోచనలతో నిద్రలోకి జారుకున్నాడు. మళ్ళీ ఉదయం ఏడు గంటలకే అతనికి ఏలూరులో తెలివి వచ్చింది. తొందరగా తెమిలి కాఫీ త్రాగుతూ పేపరు కొనుకున్నాడు. అందులో వొకచోట ఆ ప్రకటనను చూసి, శిలాప్రతిమే అయ్యాడు

"ఈ ఫొటోలో అమ్మాయి వొంటికు మన స్థిమితం లేదు. ఇంటినుండి పారిపోయింది వయస్సు యిరవైయేళ్ళు. తెల్లగా ముక్కు చివరన బంగారు కాడ దానికి ముత్యం వుంటుంది. ఆమెకు పెండ్లయింది. కానీ భర్త మోసంచేసి పారిపోవటంతో పిచ్చిదయిపోయింది. పేరు శైలజనీ... లేకపోతే మరొకటనీ చెబుతుంది. పెండ్లి చేసుకుంటానంటుంది. ఈ అమ్మాయి ఆచూకీ తెలిపినవారికి తగిన బహుమతి యివ్వబడును.

తండ్రి
పి. రాఘవేంద్రరావు
సూర్యవిహార్, భువనేశ్వర్

మరి చదవలేకపోయాడు వినయ్.

రైలు కదిలింది. పచ్చటి పొలాల మధ్య తెల్లవారుఝామున కురిసిన మంచు బిందువులు ప్రకృతి కార్చిన కన్నీటి బొట్లులా వున్నాయి.

వినయ్ వెంటనే కవరుతీసి ఎడ్రసుకు వుత్తరం రాస్తూ వొకసారి ఆకాశం కేసి చూసాడు. అక్కడ వర్షంలేదు. ఇంద్రధనుస్సు లేదు. ఆ రాత్రి శైలజ యిచ్చిన దిండు మీద ఇంద్రధనుస్సు మాత్రం అతని దగ్గర వుండిపోయింది.